
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# వేమన కవిత్వం సామాజిక స్పృహ

## (VEMANA KAVITWAM SAMAJIKA SRUHA)

**[1]Dr. Marke Poloneyes and [2]S Rakesh**
[1]Assistant Professor, Head, Department of Telugu & Principal
University P.G Centre Kollapur, Palamuru University Mahabubnagar, Telangana
[2]Junior Lecturer in Telugu, Government Junior College Boys Mahabubnagar,Mahabubnagar District, Telangana, India

"హితేన సహితం సాహిత్యమ్"

"విశ్వ శ్రేయ: కావ్యమ్" – ఈ వాక్యాలను బట్టి సార్వజనీనము, సార్వకాలికమై కవి యొక్క ఆత్మీయతను స్ఫురింప చేస్తూ విశ్వానికి మేలు చేసేది సాహిత్యం. అని తెలుస్తుంది. అది ప్రాచీన సాహిత్యమైనా లేదా ఆధునిక సాహిత్యమైనా విశ్వశ్రేయస్సు సామాజికస్పృహ దాని లక్షణం.

ప్రాచీనులు వేమనను అవతార పురుషునిగా మహిమలను చూపిన మహాయోగిగానే చూశారు కాని, కవిగా ఆదరించినట్లు కనిపించదు. ఆంధ్రసాహిత్య చరిత్రకారులు కూడా ఇటీవల కాలం వరకు వేమనను ఒక కవిగా గుర్తించినట్టులేదు. వేమనను ఒక కవిగా పరిగణించింది, కొమర్రాజు లక్ష్మణరావు, కట్టమంచి రామలింగారెడ్డి, వంగూరి సుబ్బారావు, వేటూరి ప్రభాకర శాస్త్రి, బండారు తమ్మయ్య, శేషాద్రి రమణ కవులు మొదలైన ఆధునిక విమర్శకులు. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు వేమనను మహాకవిగా ప్రతిష్ఠించి, అతని వ్యక్తిత్వంలోని ముఖ్యాంశాలను ఈ విధంగా చెప్పారు. – "వేమన ఆంధ్రులలో సాటిలేని వ్యక్తి, అతీంద్రియములైన తత్వములను దెలిసికొన వలెననునాశ, వాని ననుభవపూర్వకముగ సాధించు సాహసము, తనకు దెలిసిన వానిని నిర్భయముగా ప్రపంచమునకు బోధించు ధైర్యము, దానికి సాధనమై యిరు ప్రక్కలందును, మఱుగులేని మంచి పదును గల చురకత్తి వంటి కవితాశక్తి. దానికి మెఱుగిచ్చునట్టి సవేత దూషితము కాని ప్రపంచ వ్యవహారము లందలి సూక్ష్మదృష్టి, గాయపుమందు కత్తికే పూసి కొట్టినట్లు తిట్టుచునే నవ్వించు హాస్యకుశలత, ఇవన్నియు వేమన్నను సృష్టి చేయునపుడు బ్రహ్మదేవుడు పయోగించిన మూల ద్రవ్యములు".

మహాకవి శ్రీశ్రీ, గురజాడ అప్పారావు 'ముత్యాల సరములను' ఆంధ్రదేశానికి పరిచయం చేస్తూ వ్రాసిన మాటలు – "ఆది కాలంలో తిక్కన, మధ్యకాలంలో వేమన, ఆధునిక కాలంలో గురజాడ మన తెలుగులో మహాకవులు తెలుగుతనానికి ప్రాతినిత్యం వహించి తెలుగుభాషకు గల ప్రత్యేకతను ప్రదర్శించడం వల్లనే వీరు జగద్వంద్యులయ్యారు. వేమన మహాకవి మాత్రమే కాదు. ప్రజాకవి, తిరుగుబాటు కవి, లోకకవి కూడ. వేమన తన యుగ పురోగామి. వేమన తాత్త్వికుడు సత్యవాది. సహజ ప్రజాకవి. సంఘ సంస్కరణాభిలాషి. కారణ విమర్శకుడు. దీనజనబాంధవుడు, మూఢ అంధ విశ్వాస భంజకుడు. లోకహితైషి. ఆత్మానుభవంతో ఒక కులం ఒక మతం, ఒక దేవుడు అని చాటిన శాశ్వత సార్వజనీన మతస్థుడు. ఎగుడు దిగుడు లేని సరళమానవతావాది. కుటిలాన్ని విమర్శించినా నిష్కళంకబుద్ధికి అమ్ముడుపోయిన పెద్దమనిషి 'కూట మతానికి' ఎంత విరోధో, సత్యమతానికి అంతపట్టు గొమ్మ. యోగ్యతను పూజించే ఆదర దుగ్ధ పూర్ణ హృదయుడు" అని 'మరుపూరు కోదండరామరెడ్డి' గారు వేమనను గురించి వ్రాసిన వాక్యములు గమనించవలసినవి.

వేమన ప్రజాకవి. అంటే సామాజిక స్పృహ కలిగి ఉన్న కవి అని అర్థం. వేమన ప్రజాకవి అనటానికి కొన్ని ప్రత్యేక లక్షణాలను చెప్పవచ్చు. ప్రజలకోసం ప్రజల భాషలో వ్రాయడం ప్రధాన లక్షణం. దేశీయఛందస్సుని వాడుకొనడం వారికి స్ఫురణలో ఉండే అటువంటి చందస్సునివాడుకోవడం మరొక లక్షణం. దేశీయ ఛందస్సుతో పాటుగా సమాజ సంస్కరణ అనేది ప్రధాన లక్షణంగా ఉన్నది. సమాజంలో జరిగే ప్రతి అన్యాయానికి వేమన స్పందించాడు. సమాజంలోని ప్రతి వర్గానికి చెందినవాడు గానే వ్యవహరించాడు. చివరికి భార్య భర్తల గొడవలకి స్పందించాడు. తాను ఊహించిన సమాజం, తన కళ్ళ ఎదుట కనబడక పోవడంతో వేమన స్పందించవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రజాసమస్యలని పట్టుకోవడం ప్రజాకవి లక్షణాలలో ప్రధానమైనది. వేమన కవిత్వం ఒక ప్రాంతానికి గ్రామానికి చెందినది కాదు. అన్ని ప్రదేశాలు తనవే. అదే విధంగా ప్రజలలో అగ్ర, అధమ వర్గాల వ్యత్యాసం వేమన పద్యాలలో కనపడదు. తన దృష్టికి వచ్చిన ప్రతీలోపాన్ని వేమన ఎత్తిచూపడం వలన ఆయన ప్రజాకవి అయ్యాడు. ధర్మశాస్త్రం లోని లోపాలు సరిదిద్దాలని అన్నాడు. వర్ణవ్యవస్థలోని లోపాలు సరిదిద్దుకోవాలని భావించాడు. సమాజసమస్యలకు పరిష్కార మార్గాలు సూచించాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సమాజంలోని లోపాలను తిట్టడం కాకుండా మార్గాన్ని చూపించడం విజ్ఞుల యొక్క లక్షణం. పరుల బాధను తన బాధగా వేమన భావించాడు.

“అన్యులకు వచ్చు నాపద తనదిగా
మన్నవాడు భువిని మన్నవాడు
మన్నవారి లోన మహిపరంబును లెస్స
కన్నవాడు మిగుల ఘనుడు వేమా!”

వేమనది దోషైక దృష్టి (Negative) అనీ, ఆయన కవిత్వంలో ఖండనమే కానీ మండనం (Positive) లేదనే అభిప్రాయాలు కూడా లోకంలో ఉన్నాయి. వేమన ఖండించింది అమానుషత్వాన్ని అని, వేమన కోపం అధర్మం మీద, అని అర్థం చేసుకుంటే ఆయనలో అంతర్గతంగా ఉన్న గుణపక్షపాతం తెలుస్తుంది. పరోక్షంగానే కాక సూటిగా కూడా మానవత్వపు విలువలను ఆయన ఎలుగెత్తి చాటాడు.

“చంపదగినట్టియట్టి శత్రువుతన చేత
చిక్కెనేని కీడు సేయరాదు
పొసగ మేలు చేసి పొమ్మనుటే చాలు!
విశ్వదాభిరామ వినురవేమ” – ఇంతటి ఉన్నతమైన సామాజిక ధర్మాన్ని ఏమతాలు బోధించాయి. పరుల కొరకు సమాజం కొరకు ప్రాణాలర్పించేవాడే నిజమైన మానవుడు, అంటూ వేమన –

“గువ్వకొరకు మేను కోసిచ్చి శిబిరాజు
వార్తకెక్కె నతని కీర్తి నిక్కె
వోగు నెంచబోరు వుపకారినేగాని
మేలెరుగని వాని మేనెవ్వడెరుగును”.

వేమన పద్యాలు చాలా వరకు ఆటవెలది చందస్సులో ఉన్నాయి. కాళిదాసుకు మందాక్రాంతలాగ, భవభూతికి శిఖరిణిలాగ, తిక్కనకు కందపద్యంలాగ, శ్రీనాధుడికి సీసం లాగ, వేమనకు ఆటవెలది అనుకూలమైనది.ఆంగ్ల వాఙ్మయం నుండి కూడా రెండు సాదృశ్యాలను చూపవచ్చు. పోప్‌కవి హీరోయిక్, షేక్సపియర్ బ్లాంక్ వర్స్‌లో చేసినట్లు, వేమన ఆటవెలదులతో పాఠకుల్ని మంత్ర ముగ్దుల్ని చేసాడు. ‘హీరోయిక్ కప్లెట్’ ఛందస్సును గురించి ప్రస్థావిస్తూ ‘లిట్టన్ స్ట్రాచే’ ఇలా అన్నాడు – “ఈ చందస్సు పోప్ హస్తాలలో పరిపూర్ణత సిద్దించింది”. అలాగే వేమన చేతుల్లో ఆటవెలది సర్వాంగసుందరంగా రూపొందింది.

వేమన కోమల హృదయానికి పరాకాష్టగా మరోపద్యం చూపవచ్చు. ఇతరుల మనస్సును విరిచేవాడు వేమన దృష్టిలో పాపాత్ముడు.

“ఇనుము విరిగెనేని యినుమారు ముమ్మారు
కాచియతక నేర్చు కమ్మరీడు
మనసు విరిగెనేని మరియంట నేర్చునా
విశ్వదాభిరామ వినురవేమ”

వేమన పద్యాలలోని భాష, భావము, శైలి మొదలైనవి అచ్చతెలుగుతనాన్ని కలిగి ఉంటాయి. వేమన పద్యాలు సహజ గమన లక్షణం కలవి. వేమన సూటిగా అన్వయ కాఠిన్యం లేకుండా చెపుతాడు. పద్యరచనలో ఒద్దిక, పొందిక, చేవ ఉంటుంది. ఒకసారి వినగానే సులభంగా మనసుకు ఎక్కి, గుర్తిండిపోతుంది. ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికది చెప్పిన సహజ స్వతంత్ర కవి వేమన.

సమానత్వ సాధనలో వేమనకు మొట్టమొదట అడ్డు తగిలింది వర్ణవ్యవస్థ 17వ శతాబ్దంలోని పరరాజుల దండయాత్రలు, మహమ్మదీయ మత ప్రభావం, వ్యాపార సంస్కృతి ప్రవేశం, మొదలైన అనేక కారణాల వల్ల వర్ణవ్యవస్థ పునాదులలో ప్రకంపనలు మొదలైనాయి. కులవృత్తులను త్యజించి, ఇతర వృత్తులను చేపట్టేవారు ప్రబలిపోయారు. అధిక ధనార్జన చేయగలిగిన వృత్తుల వైపే జనులు మొగ్గు చూపారు కులానికి కర్మను నిర్ణయించే శక్తి సన్నగిల్లింది.

“కూడదేమి చేసె, కులమేమి చేసెను
భూమి యేమి చేసె బొంది కట్టి
నరుడు పడెడి పాట్లు నగుబాట్లు చూడగా
విశ్వదాభిరామ వినురవేమ”.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అయితే సహజంగా తర్కశీలి అయిన వేమన ప్రాపంచిక సుఖాలకొరకు కులపుగోడలను కూలద్రోసి మళ్ళీ ఆశిధిలాలకే కాపలాకాసే ద్వంద్వాన్ని పరిహసించాడు.

“కులము లేనివాడు కలిమిచేవెలయును
కలిమి లేని వాడు కులము దిగును
కులము కన్న మిగుల కలిమి ప్రధానంబు
విశ్వదాభిరామ వినురవేమ”

వేమన సమానతను ప్రబోధించే ఉద్యమానికి, సమకాలీన పరిస్థితుల దోహదమే కాకుండా ఆ వర్ణవ్యవస్థ లోని అమానుషత్వం అతనికి బాధను కలిగించింది. మనుషుల మధ్య హెచ్చుతగ్గులను నిర్ణయించి మానవగౌరవాన్ని కించపరచినవి కులాలే అని వేమన అభిప్రాయం. మానవజాతి సంఘటితం కావాలని వేమన ఉద్బోధించాడు. కులాలన్నీ ఒకే కులంగా మారాలి. అదే మానవ కులం, దానికి వేమన సూచించిన ఒక సంస్కరణ మార్గం నానా కుల సహపంక్తి భోజనం –

“ఉర్వివారి కెల్ల నొక్క కంచము బెట్టి
పొత్తు గుడిపి కులము పొలయ జేసి
తలను చెయ్యి బెట్టి తగనమ్మ జెప్పరా
విశ్వదాభిరామ వినురవేమ” – అయితే వేమన కులాన్ని మెచ్చుకున్నాడని ఎత్తి చూపుతూ కొందరు ఈ క్రింది పద్యాన్ని ఉదహరిస్తుంటారు –

“కులములోన నొక్క గుణవంతు డుండెనా
కులమువెలయు వాని గుణము చేత
వెలయ వనము లోన మలయజంబున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ”

ఇక్కడ ‘కులం’ అంటే కుటుంబం అని వ్యవహారార్థమే కానీ రూఢ్యర్థం కాదని, స్పష్టంగా తెలుస్తుంది. కులం అంటే ‘గ్రూప్ ఆఫ్ పీపుల్’ అనే అర్థం కూడ చెప్పవచ్చు.

వేమన తన కాలం నాటి వైదిక ధర్మ మార్గమును, మత వ్యాప్తిపేర జరుగుతున్న మూఢా చారాలను, అంధవిశ్వాసాలను, సంఘదురాచారాలను నిర్భయంగా ఎదిరించి వాటిని రూపు మాపి సమసమాజాన్ని కాంక్షించినట్లు అతని పద్యములలో కనిపించును. సామాన్య ప్రజల అనుభూతులను, భావాలను, ఆవేదనను వారు మాట్లాడే భాషలోనే వారికి ఆనందాన్ని కలిగించి, సందేశమిచ్చి సన్మార్గులను చేసిన వేమన కవిత్వం సామాజిక కవిత్వం లేదా ప్రజాకవిత్వం.

కులాల పరిస్థితి ఇలా ఉండగా మరొక సాంఘిక శాపం అస్పృశ్యత, పరమకారుణికుడైన వేమన దీనిని తీవ్రంగా ఖండించాడు.

మాలవాని నేల మరి మరి నిందింప
ఒడల నున్న మాంస మొకటి గాదె
వానలోన వెలుగువాని కులంచేది
………………………………
మాలవాని నంటి మరినీళ్ళ మునిగేరు
మాలకర్మ చేత మాలడయ్యె

ఏల తెలియరొ యీ నరపశువులు – అంటూ ప్రవర్తన వలనే మాల గాని, జన్మచేత ఎవడూ ‘మాల’ కాదని వేమన వాదించాడు. వేమన కవిత్వంలో నీతి ప్రబోధం కన్పిస్తుంది. ఈ నీతి అనేది ఆయన స్పర్శించిన అనేకానేక విషయాలలో ఒకటి మాత్రమే.

ఆనాటి కుటుంబ వ్యవస్థను గాఢంగా ప్రభావితం చేసింది వ్యభిచారం. వేమన సంసారయోగాన్ని ప్రతిపాదించాడు.

“వెతల దీర్చువాడు వేదాంత వేద్యుండు
రతుల నేలువాడు రసికుడగును
సతిని పెనగువాడు సంసారయోగిరా
విశ్వదాభిరామ వినురవేమ”

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

శాంతి సౌఖ్యాలకు నిలయమైన కుటుంబాలు, వెలుపలి నుండి నాలుకలు సాచే అవినీతి కీలలకు ఆహుతి కావడం వేమనను మిక్కిలి బాధించింది. జీవన పరిణామంలోని అనుభవం వలన, పెరిగిన సంఘబాధ్యత వలన అవినీతి జనితమైన దుష్ఫలితాలను ప్రత్యక్షంగా చూడడం వలన విశృంఖల జీవితానికి స్వస్తి చెప్పాడు. విటజీవితం సంసారులకు తగదని, సంఘానికది హానికరమని అనుభవంతో గుర్తించినవాడు వేమన.

"ఇంటియాలి విడిచి ఇల జారకాంతల
వెంట దిరుగువాడు వెర్రివాడు
పంటచేను విడిచి పరిగె యేరినయట్లు
విశ్వదాభిరామ వినురవేమ" – నీతిబద్ధమైన బాధ్యత కలిగిన సమాజాన్నే వేమన ఆకాక్షించాడు. అతని నైతికచక్రానికి ఇరుసు ప్రేమ.

వేమన మూఢనమ్మకాలను ఖండించాడు. జ్ఞానమార్గాన్ని బోధించాడు. అజ్ఞానాంధ కారంలో కొట్టుమిట్టాడే సామాన్యులను కాంతితీరం వైపు దారి చూపించాడు. ఆ కాలంలో ప్రజల అజ్ఞానాన్ని గురువులు స్వార్ధపూజలకు ఉపయోగించుకున్నారు. నిష్కల్మషయైన విశ్వాసాలు నశించి మూఢ నమ్మకాలు చోటు చేసుకున్నాయి. ఈ కారు చీకటిలో హేతువును తటిల్లత వలె ఝళిపించాడు వేమన. అందుకే కారణ విమర్శన శక్తికి పట్టాభిషేకము చేసిన మహాత్ముడు గా వేమనను శ్రీకట్టమంచి రామలింగారెడ్డి ప్రశంసించారు. చనిపోయిన వ్యక్తి భూతలం వీడి పితృలోకాలలో ఉంటాడని హిందువుల నమ్మకం. ఈ విషయంలో వేమన దృష్టివేరు. తల్లిదండ్రులను బ్రతికి ఉన్నపుడు సుఖపెట్టకుండా, చనిపోయిన తరువాత కల్లిబొల్లి కబుర్లు చెప్పేవారిని వేమన నమ్మలేదు.

"జీవిపోక ముందె జీవవస్తువులిచ్చి
జీవి నిలుపవలయు జీవనముగ
జీవి తొలగు వెనుక జీవవస్తువులీల?
విశ్వదాభిరామ వినురవేమ" – అంటూ తల్లిదండ్రులను బ్రతికి ఉన్నప్పుడే సుఖపెట్టాలి అని చెపుతాడు.

పాటుపడితే లోటన్నదే వుండదు. శ్రమపడటం ఆదిలో అలవాటు లేకపోయినా ప్రయత్నించగా అలవాటవుతుంది.

"రాయి రాయి గూర్చి రాయంగ రాయంగ
నున్న నైన యట్టు లన్ని పనులు
పాటు చేసినంతే సరిపాటి యగునయా
విశ్వదాభిరామ వినురవేమ" – మగవాడు పొలందున్నకపోతే, ఆడది ఏకులు వడకక పోతే కుడువ కూడు లేదు, కోకలేదు. అయితే పాటుపడక పరాన్న భుక్కులైతే తేరగాతినేవాళ్ళకు ఇటువంటి జీవితంలో రసికత కనిపించదు.

"చమట కారునట్లు చట్టకు పనిచెప్పి
గడన సేసి కూడు కుడవ వలయు
తల్లిదండ్రి సొత్తు తాదినరాదయా
విశ్వదాభిరామ వినురవేమ" – వేమన పద్యాలలోని భాష మాండలిక రూపాలను కూడా స్వీకరించి భూమికి నిలువెత్తు స్థాయిలోనే పరిభ్రమించింది. దేశీయపదాలకు "some grammatical forms of the verb too are local. Desy are words the roots of which are unknown" అని బ్రౌన్ అర్థం చెప్పాడు. భాషాదృష్ట్యా ఈఅర్థానికి పూర్తిగా సరిపోయే అచ్చమైన దేశీయకవి వేమన. సంసారంలో ఆడది కదురూ, మగడు కర్రూ, అవసరమైతే కర్రా, కత్తీ పట్టుకుంటేనే జీవితం చక్కగా ఉంటుందనే శ్రమైన జీవన సాదర్శ్యాన్ని వర్ణిస్తాడు. వేమనవి స్వతంత్ర భావాలు. వేమన సునిశితమైన ప్రకృతి పరిశీలకుడు. సమాజంగా తీవ్ర భావావేశపరుడు మనస్సుకు కవి హత్తుకునే ఆలోచనలు కలవాడు. చెప్పదలచుకున్నది నిస్సంకోచంగా చెప్తాడు వేమన.

డబ్బుకు దాసోహమనే మూర్ఖుల్ని అసహ్యించుకున్నా, ధనబలాన్ని మాత్రం త్రోసి పుచ్చలేదు. కలిమికన్న లేమి అధిక అనర్థదాయకమని వేమన అభిప్రాయం

"తల్లిబిడ్డలకున్న దగవు పుట్టించెదు
ధనము సుఖము, గూర్చదని వచింత్రు
కాని గడనలేక గడచుటయెట్లురా!
విశ్వదాభిరామ వినురవేమ"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కబీరు వలె వేమన ఏకేశ్వరోపాసకుడు. భగవంతుడొక్కడే అని నొక్కి చెప్పాడు. ఏకేశ్వర సిద్ధాంతం ఒకే మతాన్ని సహజీవనాన్ని ప్రభోదిస్తుంది. కబీరు వలె వేమన కూడా ఈసత్యాలనే ప్రత్యేకంగా నొక్కి చెప్పాడు.

"పసులవన్నెవేరు పాలేక వర్ణమౌ
పుష్పజాతివేరె పూజయొకటి
దర్శనములు వేరె దైవంబునొక్కడె
విశ్వదాభిరామ వినురవేమ"

సంఘంలో చదువుకుంటె సంస్కారము ముఖ్యమని వేమన అభిప్రాయం.

"ఎంత చదువుచదివి ఏమేమి జేసిన
హీనుడవ గుణంబు మానలేదు
బొగ్గుపాల గడుగ పోవునా మలినంబు
విశ్వదాభిరామ వినురవేమ"

"అల్పుడెపుడు పల్కు ఆడంబరము గాను
సజ్జనుండు పల్కుచల్లగాను
కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ" – నిండుకుండ తొణకదు, అంటే ఇదేనేమో.

వేమన కవిత్వము సమాజానికి కాగడా పట్టినట్లుండును చిన్నచిన్నమాటలలో ఎంతో లోకానుభవము జ్ఞానం కనిపించును.

"వేరు పురుగు చేరి వృక్షంబు చెరచును
చీడపురుగు చేరి చెట్టు చెరచు
కుత్సితుండు చేరి గుణవంతు చెరచురా
విశ్వదాభిరామ వినురవేమ" – వేమనకు సమాజం అంటే స్పష్టమైన అవగాహన ఉంది. సమాజంలోని ప్రతి చిన్న కదలికకు ప్రతిస్పందించే సున్నితమైన మనసు ఉంది. సమాజంలో ఏదో ఒక వర్గానికి కట్టుబడిపోయి మిగిలిన సంఘవ్యక్తులను పట్టించుకోని తత్త్వం వేమనకు లేదు. సమాజసర్వస్వాన్ని ఒక దర్శనంతో చూసి ఆమొత్తాన్ని తన 'ఇంటిలోని' పోరుగా భావించే స్థితికి ఎదిగాడు. ఇంకా సమాజ జాగృతికి తన కవిత్వము ద్వారా వేమన ఈ క్రింది విధంగా ఉపదేశము ఇచ్చాడు.

తప్పులెన్నువారు తండోపతండంబు
ఉర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు

అనువుగానిచోట అధికులమనరాదు
కొంచముండు టెల్ల కొదువ గాదు
కొండ అద్దమందు కొంచెమై యుండదా

అనగ అనగ రాగమతిశ యిల్లుచు నుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన

కోపమున ఘనత కొంచెమై పోవును
కోపమునను మిగుల గోడుజెందు
కోపమడచెనేని కోరిక లీడేరు. – ఈవిధంగా తప్పు పట్టేవారు తమ తప్పులు పట్టించుకోరని, అనువుగాని చోట అణగి ఉండాలని, అభ్యాసం కూసువిద్య అని, కోపం అనర్థదాయకమని ఇటువంటి లోకరీతులకు సంబందించిన విషయాలను వేమన సామాన్య పద్యాలలో ఎంతో చక్కగా చెప్పాడు.

డా॥ కట్టమంచి రామలింగారెడ్డి గారు వేమన గూర్చి ఒక ప్రసంగంలో ఇలా అన్నారు "వేమన విద్యాధికుడు, పండితుడూ కాదు. కాని జీవితాన్ని, ఆధ్యాత్మిక, భౌతిక సమస్యల్ని తరచిచూచి అందలి సత్యాలను పునరాలోచించే మహామనిషి ఆయన కవిత్వం స్వచ్ఛమైన చలమ. శైలిలో, భావనలో స్వతంత్రమైనది. పాదత్రయంలోనే పద్యసారాన్నంతా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఇముద్చుతాడు. సంక్షిప్తత వ్యంగ్యానికి హృదయమైతే ప్రపంచంలో ఇంతుకు మించిన వ్యంగ్యం లేదు. సాంఘిక దృక్పథం లేదా సామాజిక స్పృహ వేమన కవిత్వంలో అధికమని చెప్పవచ్చు.

గంగిగోవుపాలు గంటెడైనను చాలు
కడివెడైననేమి ఖరము పాలు
భక్తి గలుగు కూడు పట్టెడైనలు చాలు – అని
ఆత్మశుద్ధి లేని ఆచార మదియేల
భాండ శుద్ధి లేని పాకమేల
చిత్త శుద్ధి లేని శివపూజ లేలరా – అని
చదువులందు పాడి మొదవులందును స్త్రీల
పెదవులందు రాజ్యపదవులందు
ఆశలుడిగినట్టి అయ్యలు ముక్తులు – అని వేమన ఎలుగెత్తి చాటినాడు.

ఈ విధంగా వేమన ప్రజాకవి, సమాజ స్పృహ కలిగిన కవి. అతన కలంలో బలం ఉంది. ప్రజా జీవనాడులలో నాటుకు పోయిన, స్వాభావిక రచనాసంవిధానము అతనిది, అతని కవిత్వము ఆదర్శమైనది. ఆచరణీయమైనది. ఇతరుల మెప్పు కోసం వేమన కవిత్వం రాయలేదు. తాను నమ్మిన సత్యమును, సంఘంలోని అన్యాయాలను నిర్భయంగా నిర్మొహమాటంగా ఖండిస్తూ, సూటిగా, స్పష్టంగా కవిత్వాన్ని చెప్తాడు. అందుకే అతడు ప్రజాకవి ప్రజల కవి. సంఘ విమర్శకు, సంఘోద్ధరణకు హాస్య ప్రయోజనాన్ని చక్కగా గుర్తించిన మహామేధావి వేమన.

గుహలలోన, జోచ్చి గురువుల వెదకంగ
క్రూరమృగ మొకండు దారసిలిన
ముక్తిమార్గ మదిమె ముందుగా జూపురా – అనేపద్యం నందును,
గొడ్డుటావు బితుక గుండ గొంపోయిన
పండ్లురాలదన్ను పాలనీదు
లోభివాని నడుగంగ లాభంబు లేదయ – అనే పద్యం నందు.
మేకకుతిక బట్టి మెడచునున్న కుడువగా
ఆకలేలమాను నాశగాక
లోభివాని నడుగ లాభంబు గలుగునా – అనే పద్యమునందును
సకలతీర్థములను సకల యజ్ఞంబుల
తలలు గొరగకున్న ఫలములేదు
మంత్రజలము కన్న మంగలి జలమెచ్చు – అనే పద్యము నందు వేమన హాస్యచమత్కృతి చక్కగా కన్పించుచున్నది. వేమన సమాజరుగ్మతలను గుర్తించాడు. గుర్తించిన దానిని సంఘవిమర్శతో తన పద్యాలలో ప్రతిబింబించాడు.

ఏ ప్రమాణాలతో పరిశీలించినా వేమన ప్రజాకవి, మహాకవి అన్నది పరమ సత్యం, ప్రజాభి మానాన్ని ప్రసిద్ధిని బట్టి చూసినపుడు ప్రాచీనాధునికాంధ్ర కవులందరిలో వేమనను మించిన మేటికవి లేదు. ప్రజల్లో పట్టం లేని ప్రభువు వేమన. అసంఖ్యాక ప్రజానీకంతో, ప్రజల భాషలో మాట్లాడిన ప్రజాకవి వేమన. కనుకనే సామాన్య ప్రజలు తమ హృదయాలను వేమనకు అర్పించారు. అప్పుడపుడు వేమన వాక్పౌరుషాన్ని తట్టుకోలేక పోయినా, అతని చిత్తశుద్ధి వారికి తెలుసు కాబట్టి వేమనను ఎంతో అభిమానించారు.

వేమన కవితా తూణీరంలో వ్యంగ్య పరిహాసం, వ్యాజస్తుతి అన్న రెండు వాడియైన బాణాలున్నాయి. ఈ విషయాన్నే డా॥ సి.ఆర్.రెడ్డి ఇలా పేర్కొన్నారు. హేతువుకు లొంగని మూఢవిశ్వాసాలను గురిచి వాదించడం నిష్ప్రయోజనం అన్నది వాల్టేరు సూక్తి. వేమనకు కూడా ఇటువంటి భావనలో పరిపూర్ణ విశ్వాసముంది. కనుక వేమన వాదించడు. కాని గాయమయ్యేలా దెబ్బతీసి ఆ బూటకాల్ని పరిహాస పాత్రం చేస్తాడు. “వేమన వ్యాజస్తుతికి, వ్యంగ్యపరిహాసానికి అనేక ఉదాహరణలున్నాయి. బాహ్యాచారాలను ఆచరిస్తూ అంతరంగిక పారిశుద్ధ్యం లేనివారిని విమర్శిస్తూ –

నీళ్ళమునుగువాడు నిర్మలాత్ముడు గాడు
పూర్ణమైన ముక్తి బొందలేడు
నీరుకోడి యెపుడు నీళ్ళను మున్గదా
విశ్వదాభిరామ వినురవేమ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

భూతి దేహ మందు బూసిన నయ్యేనా
నిష్ఠ శివుని యందు నిలుపవలయు
గాక బూడ్దెయందు గాడిద పోరలదా
విశ్వదాభిరామ వినురవేమ
ఆకు లెల్ల దిన్నమేకపోతులకేల
కాకపోయెనయ్యో కాయసిద్ధి
లోకులెల్ల వెట్టి పోకళ్ళ బోదురు
విశ్వదాభిరామ వినురవేమ – ఈ విధంగా వేమన భాహ్యాచారాలను చాలా కటువుగా విమర్శించాడు.

వేమన దృక్పథములోని విశ్వజనీన దృష్టని బట్టి, మానవత్వమునకు సంబందించిన మౌళిక హేతువులను అతడు సృజించిన శక్తిని బట్టి ప్రతి వారిని స్పందింపచేసే అతని సూక్తులలోని సూనృత మాధుర్యాన్ని బట్టి అంధ్రదేశముననే కాక ఖండాంతరములలో కూడా వేమనకీర్తి ప్రతిష్ఠలు విస్తృతి పొందాయని చెప్పవచ్చు. అంధ్రేతర విశాల ప్రపంచానికి పరిచయం చేయదగిన ఏకైక అంధ్రకవి వేమన ఒక్కడే అని నార్ల వేంకటేశ్వరరావుగారి అభిప్రాయం. చాల్లెస్ ఫిలిప్ బ్రౌన్ మహామేధావే కాక బాషా శాస్త్రఘ్నుడు కావడం చేత వేమన కవిత్వాన్ని భాషాదృష్టితో పరిశీలించాడు. తెలుగుభాషను అభ్యసించదలచుకున్నవారికి ఉపయోగకరంగా సరళమైన శైలిలో విషయవైవిద్యంతో కూడిన కవిత్వాన్ని చెప్పిన కవులెవరని బ్రౌన్ అన్వేషిస్తున్నపుడు అతని కంట పడినవాడు వేమన ఇట్టి పరిమిత పరిధిలో వేమనతో సరితూగ గలవాడు యూరోపియన్ కవుల్లో గ్రీసుదేశస్థుడైన లూసియన్ ఒక్కడే తనకు కన్పిస్తున్నట్లు బ్రౌన్ పేర్కొన్నాడు. గ్రీకు వాఙ్మయంలో లూసియన్ కవివలె తెలుగు సాహిత్యంలో వేమన తెలుగు భాషా సాహిత్య ప్రారంభకులకు ఉపయోగకారి అని బ్రౌన్ అభిప్రాయం.

సృజనాత్మక శక్తికి సునిశిత హాస్యానికి, వ్యంగ్యానికి, స్వాభావికతకు, నిస్సంకోచమైన భావప్రకటనకు, మూఢ విశ్వాసాల ఖండనకు, కాపట్యనిరసనకు తెలుగు వాఙ్మయంలో వేమనను మించిన కవి లేడని రెడ్డి గారి అభిప్రాయం. కావ్యాలు వ్రాయని కవి, కవి అనిపించు కోని మహాకవి. కల్పనల కిటుకు ఎరిగిన కవితా శిల్పి, భావవికాసానికి నెలవైన భాషకలిగిన పండితుడు, పద ప్రయోగ మర్మ మెరిగిన రసజ్ఞుడు. లోకమెరిగిన ఇంగితజ్ఞాని ఈ గ్రామీణ కవి. కాబట్టే వేమన లోకకవి అయినాడు. అని కళాప్రపూర్ణ మరువూరు కోదండ రామిరెడ్డి గారు వ్రాసిన వాక్యాలు గమనించదగినవి. ప్రౌఢ సంస్కృత శైలిలేకుండానే ఆటవెలది అనే చిన్నపద్యంలోనే సూక్ష్మాతి, సూక్ష్మములైన భావములను ప్రకటించిన వేమన ప్రజాకవి, సామాజిక స్పృహ కలిగిన కవి, మహాకవి అని చెప్పవచ్చును.

<u>ఉపయుక్త గ్రంథసూచి</u>

1. వేమన – రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ
2. ప్రజాకవి వేమన – ఎన్.గోపి
3. వేమన – నార్ల వేంకటేశ్వరరావు
4. మన వేమన – ఆరుద్ర
5. తెలుగు సాహిత్య సమీక్ష – డా॥ జి. నాగయ్య